ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-1 తేదిః 3.9.2014.

జపాన్‌లో జరిగే అంతర్జాతీయ పెయింటింగ్ ప్రదర్శనలో పాల్గొనే తెలంగాణ యూనిట్‌కు ప్రభుత్వం లక్షన్నర రూపాయల ఆర్థిక సహాయం అందించింది. పెయింటింగ్ అండ్ ఇన్‌స్టలేషన్ ఆర్టిస్ట్‌లతో జపాన్‌లోని ఓసాకాలో బివాకో బీనెల్ (Biwako Biennale) పేరుతో ఈ ప్రదర్శన జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేసిన చిత్రాలను ఇందులో ప్రదర్శిస్తారు. స్వీట్ హార్ట్ పేరుతో తెలంగాణకు చెందిన స్వాతి, విజయ్‌లు రూపొందించిన పెయింటింగ్ కూడా ఈ ప్రదర్శనకు ఎంపికయ్యింది. ప్రభుత్వం స్వాతి, విజయ్‌లు జపాన్ వెళ్లి తమ కళను ప్రదర్శించడానికి లక్షన్నర రూపాయల సహాయం అందించింది. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ తరపున ప్రభుత్వ సలహాదారుడు కెవి.రమణాచారి ఈ చెక్కును స్వాతి, విజయ్‌లకు అందించారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం